# September 2019

## పెసర విత్తనాల పంపిణీ

రేణిగుంట : రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ రాస్ కేవీకే (కృషి విజ్ఞాన కేంద్రం)లో సోమవారం రైతులకు పెసర విత్తనాలు పంపిణీ చేశారు. చిన్నగొట్టిగల్లు మండలం గండ్లపల్లె గ్రామానికి చెందిన 25 మంది రైతులకు డబ్ల్యూజీజీ-42 రకం పెసర విత్తనాలను ప్రథమ శ్రేణి పప్పు దినుసుల ఉత్పత్తి నిమిత్తం ఉచితంగా అందజేశారు. పెసర విత్తనాలతోపాటు కలుపు మందు ఇచ్చారు. ఈ సందర్భంగా కృషివిజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ 60–65 రోజుల పంటకాలంలో ఈ పైరు పల్లాకు తెగులుకు గురికాదన్నారు. ఎకరాకు ఐదు నుంచి ఆరు క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. పెసర పంట యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు అవగాహన కల్పించారు. కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ దివ్య, రామకుమార్, సోమశేఖర్‌బాబు పాల్గొన్నారు.



రైతులకు పెసర విత్తనాలు పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్త శ్రీనివాసులు

Eenadu ePaper
epaper.eenadu.net

Main Edition | District | SRIKALAHASTI

## పెసర విత్తనాల పంపిణీ

కరకంబాడి (రేణిగుంట), న్యూస్‌టుడే: రాస్ కేవీకేలో భారత ఆహార భద్రతా మండలి వారి సహకారంతో చిన్నగొట్టిగల్లు మండలంలోని దివపూరు గండ్లపల్లి గ్రామానికి చెందిన 25 మంది రైతులకు డబ్ల్యూజీజీ 42 రకం పెసర విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ విత్తనంతో పాటుగా జీవన ఎరువులు, కలుపు మందులను కూడా రైతులకు అందజేసినట్లు తెలిపారు. శాస్త్రవేత్తలు డాక్టర్ దివ్య, రామకుమార్, సోమశేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 10/18

## ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి



పూల సాగును పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు



## రైతులకు విత్తనాల పంపిణీ

రేణిగుంట, సెప్టెంబరు 9: రేణిగుంట మండలం ఆంజనేయపురం రాస్ వనస్థలి కేంద్రంలో సోమవారం రైతులకు ప్రథమ శ్రేణి పప్పు దినుసుల విత్తనాలతో పాటు జీవన ఎరువులు, కలుపు నివారణ మందులను సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు అందజేశారు. పెసర పంట యాజమాన్య పద్ధతుల గురించి డాక్టర్ దివ్య రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రామకుమార్, సోమశేఖర్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

ఈనాడు

## పౌష్టికాహారంతో ఆరోగ్యం మెరుగు

రేణిగుంట, న్యూస్‌టుడే: ప్రతి మహిళా పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని రాస్ కేవీకే గృహ విజ్ఞాన శాస్త్రవిభాగం శాస్త్రవేత్త ఎవీ శ్రీలత తెలిపారు. మండలంలోని ఎర్రమరెడ్డిపాలెంలో మంగళవారం పౌష్టికాహార ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు.

Date : 11/09/2019 EditionName : ANDHRA PRADESH ( CHITTOOR, SRIKALAHASTI ) PageNo : Page 02

## పంట క్షేత్రాల్లో శాస్త్రవేత్తల పర్యటన



సాక్షి 23/28

## కేవీకేను సందర్శించిన ఐసీఏఆర్ శాస్త్రవేత్తలు



ప్రదర్శన క్షేత్రాలను సందర్శిస్తున్న ఐసీఏఆర్ శాస్త్రవేత్తలు

రేణిగుంట: రేణిగుంట మండలం కరకంబాడి వనస్థలిలో ఉన్న రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని బుధవారం సీఏఆర్ శాస్త్రవేత్తల బృందం సందర్శించారు. రాస్ కేవీకేలో చేపట్టిన జాతీయ వాతావరణ అనుకూలిత వ్యవసాయ పథకం (నిక్రా) కార్యక్రమాల పర్యవేక్షణ కోసం హైదరాబాద్ నుంచి వచ్చారు. శాస్త్రవేత్తలు డా.ఎస్.సుధాకర్, కేవీ ప్రసాద్, శ్రీనివాసన్, డా.రమేష్‌లతో కూడిన బృందం వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి సాగు విధానాలను పరిశీలించారు. 2015-16 నుంచి 2019-20 కాలంలో నిక్రా పథకం కింద రాస్ చేపట్టిన కార్యక్రమాలను వారికి రాస్ ప్రధాన శాస్త్రవేత్త డా.శ్రీనివాసులు వివరించారు. వర్షాధార పంటలు, యాజమాన్య పద్ధతులను గురించి తెలియజేశారు. రాము అమలు చేస్తున్న ఆధునిక వ్యవసాయ విధానాలు, రైతు అవగాహన కార్యక్రమాలను గురించి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాస్ కేవీకే శాస్త్రవేత్తలు డా. సుధాకర్, దివ్య, పద్మజ, మనోహర్, శ్రీలత, రామకుమార్, సోమశేఖర్‌బాబు పాల్గొన్నారు.

Main Edition | District | CHANDRAGIRI

## నిక్రా ప్రాజెక్టు సందర్శించిన ఐసీఏఆర్ శాస్త్రవేత్తలు



Eenadu ePaper
epaper.eenadu.net

Main Edition | District | SRIKALAHASTI

## రైతు సంక్షేమానికి అన్నివిధాల సహకారం



## పశువులకు ఇనాఫ్ ట్యాగ్ వేయించండి



మండలంలో పంపిణీ చేస్తున్న జేడీ వెంకట్రావ్

సాక్షి Thu, 12 September 2019



రైతులకు మునగ మొక్కలు పంపిణీ చేస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు

## రైతు భరోసాపై సమగ్ర జాబితా సిద్ధం చేయాలి

**ఎర్రావారిపాలెం, న్యూస్‌టుడే :** రైతు భరోసాపై 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు సమగ్ర సర్వేచేసి జాబితా సిద్ధం చేయాలని తహసీల్దారు భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో రైతు భరోసా పథకం సిద్ధం చేసే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వ్యవసాయాధికారి ఖాదర్‌బాషా వివరించారు. అనంతరం రాస్ కృషివిజ్ఞాన కేంద్రం అధికారులు రైతులకు ఉచితంగా మునగ మొక్కలను ... చేశారు.



## రాస్ కేంద్రాన్ని సందర్శించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



రాస్ వనస్థలి కేంద్రంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు

ఈనాడు

## కేవీకేను సందర్శించిన ఐసీఏఆర్ శాస్త్రవేత్తలు

**కరకంబాడి (రేణిగుంట), న్యూస్‌టుడే:** రాస్ కేవీకేను బుధవారం హైదరాబాద్‌కు చెందిన ఐసీఏఆర్ శాస్త్రవేత్తలు డాక్టర్ సుధాకర్, కేటీ ప్రసాద్, డాక్టర్ శ్రీనివాసన్, డాక్టర్ రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా రాస్ కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు, ఉద్యాన శాస్త్రవేత్త పీఎస్ సుధాకర్ నిక్రా పథకంలో 2015-16 నుంచి 2019-20 వరకు చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించారు. ఐసీఏఆర్ శాస్త్రవేత్తల బృందం వివిధ పంటల ప్రదర్శన క్షేత్రాలను, నర్సరీని, భూసార పరీక్ష కేంద్రాన్ని సందర్శించి రాస్ కేవీకే శాస్త్రవేత్తలను అభినందించారు.



వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

: ANDHRA PRADESH PageNo : 02



రైతులకు మునగ మొక్కలు పంపిణీ చేస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు

## రైతు భరోసాపై సమగ్ర జాబితా సిద్ధం చేయాలి

**ఎర్రావారిపాలెం, న్యూస్‌టుడే :** రైతు భరోసాపై 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు సమగ్ర సర్వేచేసి జాబితా సిద్ధం చేయాలని తహసీల్దారు భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో రైతు భరోసా పథకం సిద్ధం చేసే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వ్యవసాయాధికారి ఖాదర్‌బాషా వివరించారు. అనంతరం రాస్ కృషివిజ్ఞాన కేంద్రం అధికారులు రైతులకు ఉచితంగా మునగ మొక్కలను ... చేశారు.

Chittoor constit...
epaper.andhrajyothy.com



## రైతు రాజ్యమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే మధు





## రైతుల సంక్షేమానికి వైసీపీ అండ



## పాడిపశువుల పెంపకంలో అప్రమత్తత అవసరం





పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త డాక్టర్ ఎ.బి.శ్రీలత

## పోషకాహార లోపంతో అనారోగ్యం

**జీవకోన (తిరుపతి), న్యూస్‌టుడే:** మహిళలు పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎ.బి. శ్రీలత సూచించారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో తిరుపతి నగరంలోని ఎల్‌బీనగర్, శ్రీనివాసనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం పోషకాహార ప్రాధాన్యం, చిరుధాన్యాల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. సరైన పోషకాలు లేకుంటే మహిళలు అనారోగ్యం పాలవుతారన్నారు. గర్భిణులు, డెలివరీకి ముందు, డెలివరీకి తరువాత ... పోషక ఆహారాన్నే తినాలని సూచించారు. ఇందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ శక్తిని ఇచ్చే చిరుధాన్యాలను ప్రతి ఒక్కరూ ఆహారంగా వినియోగించాలన్నారు. రక్తహీనత, ఎ విటమిన్ లోపం వంటి సమస్యలను చిరుధాన్యాలు తొలగిస్తాయన్నారు. గర్భిణులు, తల్లీ బిడ్డలు తప్పకుండా చిరుధాన్యాల పట్ల అవగాహన పెంచుకుని, ఆహారంగా తీసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు పర్యవేక్షకురాలు పి.శైలజకుమారి సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు గిరిజారాణి, తులసి, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.



## ప్రతి వర్షపు బొట్టునూ ఒడిసిపట్టాలి



పూలసాగు గురించి విద్యార్థులకు వివరిస్తున్న శాస్త్రవేత్త సుధాకర్



పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త డాక్టర్ ఎ.బి.శ్రీలత

# పోషకాహార లోపంతో అనారోగ్యం

**జీవకోన (తిరుపతి), న్యూస్‌టుడే:** మహిళలు పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎ.బి. శ్రీలత సూచించారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో తిరుపతి నగరంలోని ఎల్‌బీనగర్, శ్రీనివాసనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం పోషకాహార ప్రాధాన్యం, చిరుధాన్యాల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. సరైన పోషకాలు లేకుంటే మహిళలు అనారోగ్యం పాలవుతారన్నారు. గర్భిణులు, డెలివరీకి ముందు, డెలివరీకి తరువాత పోషక ఆహారాన్నే తినాలని సూచించారు. ఇందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ శక్తిని ఇచ్చే చిరుధాన్యాలను ప్రతి ఒక్కరూ ఆహారంగా వినియోగించాలన్నారు. రక్తహీనత, ఎ విటమిన్ లోపం వంటి సమస్యలను చిరుధాన్యాలు తొలగిస్తాయన్నారు. గర్భిణులు, తల్లీ బిడ్డలు తప్పకుండా చిరుధాన్యాల పట్ల అవగాహన పెంచుకుని, ఆహారంగా తీసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు పర్యవేక్షకురాలు పి.శైలజకుమారి సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు గిరిజారాణి, తులసి, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

Main Edition | District | CHANDRAGIRI

# నీటి సంరక్షణతో భూగర్భ జలాల పెంపు



సోమవారం 23 సెప్టెంబరు 2019

## సోమవారం 23 సెప్టెంబరు 2019

### పట్టులో యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

**చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే :** పట్టు పురుగుల పెంపకంలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం పట్టు శాస్త్రవేత్త పద్మజ అన్నారు. ఆదివారం చిన్నగొట్టిగల్లులోని చెరువుముందరపల్లిలో తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పట్టు రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ సేంద్రియ వ్యవసాయ స్థానం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, ఘజియాబాద్‌లో అభివృద్ధి చేసిన వేస్ట్ డీ కంపోజర్ కల్చర్‌ను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు.

# పంట క్షేత్రాల్లో... ప్రత్యేక పాఠాలు









# పట్టు పురుగుల పెంపకం లాభదాయకం



వేస్ట్ డీకంపోజర్ ద్రావణాన్ని పంపిణీ చేస్తున్న పద్మజ

## పట్టు రైతులకు శిక్షణ



వేస్ట్ డీకంపోజర్ కల్చర్ తయారీపై శిక్షణ ఇస్తున్న శాస్త్రవేత్త

భాకరాపేట : పట్టు పురుగుల పెంపకంలో మెలకువలు అవసరమని రాస్-కేవీకే శాస్త్రవేత్త పద్మజ పేర్కొన్నారు. రాస్-కేవీకే ఆధ్వర్యంలో ఆదివారం చిన్నగొట్టిగల్లు మండలం చెరువు ముందరపల్లెలో పట్టు రైతులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ పట్టు పురుగులకు సంక్రమించు వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పట్టు పురుగు శీతల రక్త జీవులు అని తెలుసుకోవాలన్నారు. పట్టు పురుగుల శరీరంలో ఉష్ణోగ్రతలు మారుతాయని, తద్వారా పాలుగారు రోగము (గ్రాసరీ), సున్నరోగము(ఫ్లాచరీ) సంక్రమించే అవకాశం ఉందన్నారు. పట్టు పురుగులకు అనువైన ఉష్ణోగ్రత శాతాన్ని అందిస్తూ, నాణ్యమైన మల్బరీ ఆకులను పురుగులకు మేతకు అందజేయాలన్నారు.

**వేస్ట్ డీ కంపోజర్ కల్చర్ తయారీపై అవగాహన**

జాతీయ సేంద్రియ వ్యవసాయ స్థానం (ఎన్‌సీఓఎఫ్) ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఘజియాబాద్ వారు అభివృద్ధి చేసిన వేస్ట్ డీ కంపోజర్‌ను రైతులకు ఉచితంగా అందజేశారు. వేస్ట్ డీకంపోజర్ కల్చర్‌ను వినియోగించి అధిక మొత్తంలో ద్రావణాన్ని తయారు చేసుకునే విధానాన్ని ప్రత్యక్షంగా చేసి చూపారు. 30 రోజుల్లో 10,000 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను సేంద్రియ ఎరువుగా మారుస్తుందన్నారు. పట్టుపురుగులను పెంచగా వచ్చిన వ్యర్థాలతో ఈ ద్రావణం ఉపయోగించి సేంద్రియ ఎరువుగా కుళ్లబెట్టి మల్బరీ తోటలకు వేస్తే నేల స్వభావం మారుతుందన్నారు.